13న ఉద్యోగ మేళా

ఇంద్రవెల్లి/ నార్నూర్, మార్చి 10: గిరిజన నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఐకేపీ ఏపీఎం రాథోడ్ రామారావ్, జేఆర్‌పీ సంజీవ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 13న ఉదయం 11 గంటలకు ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఆధ్వర్యంలో మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువత విద్యార్హత, కుల ధ్రువీకరణ జిరాక్స్ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. 18 నుంచి 35 ఏళ్లలోపు వారు అర్హులని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఉద్యోగం చేసేందుకు ఆసక్తి గల వారు ఇంటర్వ్యూకు హాజరుకావాలన్నారు. మేళాకు హైదరాబాద్‌లోని 15 ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు హాజరై వెయ్యి ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

తాంసి (తలమడుగు), మార్చి 10 : తలమడుగు మండలంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని బీఆర్ఎస్ నాయకుడు అభిరాంరెడ్డి తెలిపారు. ఉదయం 9.30 గంటలకు కుచులాపుర్ సాయిబాబా 21వ వార్షికోత్సవంలో పాల్గొని, ఖోడద్‌లో10.30 గంటలకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి భూమి పూజ చేస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని కోరారు.

విరగబూసిన మోదుగ చెట్టు

విరగబూసినన మోదుగ

ఉట్నూర్ రూరల్, మార్చి 10: అడవిలో వేసవిలో చెట్ల ఆకులు రాలుతాయి. కానీ మోదుగ చెట్టు మాత్రం నిండుగా పూలుపూయడంతో అడవికే అందం వస్తుంది. అడవిలో ఎటు చూసినా మోదుగ పూలే ఎక్కువ కనిపిస్తాయి. శివరాత్రి రోజు ఈ పూలతో పూజలు చేయడం ప్రత్యేకం. సహజసిద్ధంగా లభించే ఈ పూలతో హోలీ పండుగకు రంగులు తయారు చేసి ఆడడం విశేషం.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

నార్నూర్: మండల కేంద్రంలోని త్రిరత్న బుద్ధ విహార్‌లో సావిత్రీబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు, బోథ్: సానాలలో నివాళులర్పిస్తున్న పూలే వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

సంఘ సంస్కర్త సావిత్రీబాయిపూలే

- మహిళాభ్యుదయానికి ఎనలేని కృషి
- జిల్లా వ్యాప్తంగా సావిత్రీబాయి వర్ధంతి
- నివాళులర్పించిన నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళ లు



ఎదులాపురం: పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు, ఇంద్రవెల్లి: త్రిరత్న బుద్ధ విహార్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళ లు

నార్నూర్, మార్చి 10: మహిళాభ్యుదయానికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రీబాయిపూలే అని మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని త్రిరత్న బుద్ధవిహార్‌లో సావిత్రీబాయి పూలే వర్ధంతిని ఆదివారం నిర్వహించి, పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి మహిళలకు విద్యనందించారని గుర్తు చేశారు. మహిళల కోసం ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి సబ్బండ వర్గాలకు విద్యను అందించారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గాజుల పోతన్న, ఉపాధ్యక్షుడు తుమ్మ శ్రీధర్, కార్యదర్శులు విజయ్‌భాస్కర్ రెడ్డి, కసిరి పోతన్న, బౌద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా బోథ్ అధ్యక్షుడు అమృతరావ్ పాటిల్, సంఘపాల్, జక్కుల రవి, సొసైటీ సభ్యులు చెట్లపెల్లి అనిల్, సదానందం, బలరాం తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

బోథ్, మార్చి 10 : మహిళలు, యువతులు సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పూలే వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి రమేశ్ బత్తుల సూచించారు. ఆదివారం సోనాలలో పూలే వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రీబాయి పూలే దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి మహిళలకు విద్యనందించారని గుర్తు చేశారు. మహిళల కోసం ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి సబ్బండ వర్గాలకు విద్యను అందించారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గాజుల పోతన్న, ఉపాధ్యక్షుడు తుమ్మ శ్రీధర్, కార్యదర్శులు విజయ్‌భాస్కర్ రెడ్డి, కసిరి పోతన్న, బౌద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా బోథ్ అధ్యక్షుడు అమృతరావ్ పాటిల్, సంఘపాల్, జక్కుల రవి, సొసైటీ సభ్యులు చెట్లపెల్లి అనిల్, సదానందం, బలరాం తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడలో సావిత్రీబాయి పూలే వర్ధంతి

ఇచ్చోడ, మార్చి 10 : మండలకేంద్రంలో మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రీబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులిగా సావిత్రీబాయి పూలే పని చేశారని గుర్తు చేశారు. అణగారిన జాతుల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. ఇక్కడ మాల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

సావిత్రీబాయిపూలే సేవలు చిరస్మరణీయం

ఎదులాపురం, మార్చి 10: దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే సేవలు చిరస్మరణీయమని అఖిల భారతీయ మాలమహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న కొనియాడారు. సావిత్రీబాయి 128వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆవరణలోగల పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. నేటి మహిళలు సావిత్రీబాయి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. రాష్ట్ర కోశాధికారి సతీశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు విజయ్, రామ్‌కిషన్, జనార్దన్ ఉన్నారు.

మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ సంఘం నాయకులు అల్లూరి భూమన్న, అర్హ రమేశ్, సాయిబాబా, అర్హ దేవీదాస్, కృపావరం, అరుణ్, సూర్యవరప్రసాద్, కిరణ్, సత్యనారాయణ, రాహుల్, నిమ్మల ప్రశాంత్, క్రాంతికుమార్ తదితరులు ఉన్నారు.

సావిత్రీబాయితోనే మహిళ లకు విద్యాహక్కు

ఇంద్రవెల్లి, మార్చి10: సావిత్రీబాయి కృషితోనే మహిళలకు విద్యాహక్కు లభించిందని మహామాయ ఉపాసిక సంఘం అధ్యక్షురాలు సోమోరే మాయాబాయి పేర్కొన్నారు. మిలిందనగర్‌లోని త్రిరత్న బుద్ధవిహార్‌లో మహిళల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే వర్ధంతిని నిర్వహించి, పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహామాయ ఉపాసిక సంఘ నాయకులు ప్రభావతి, ఉజ్వల, మాయావతి, లత, దృపత, ఛాయ, ఇంద్రాబాయి, దీపిక, సోనాలి, శీలాబాయి, వైష్ణవి, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి వాగ్మారే కామ్‌రాజ్ పాల్గొన్నారు.

పూలేతోనే మహిళ లకు ప్రత్యేక గుర్తింపు

ఇంద్రవెల్లి, మార్చి 10: సమాజంలో మహిళలకు సావిత్రీబాయి పూలేతోనే ప్రత్యేక గుర్తింపు లభించిందని జీవన్ ఆధార్ సొసైటీ సభ్యుడు సోన్‌కాంబ్లే గోపీనాథ్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని ప్రబుద్ధనగర్ బుద్ధ విహార్‌లో జీవన్ ఆధార్ సొసైటీ సభ్యులు, మహిళల ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశంలోని మహిళలను విజ్ఞానం వైపు నడిపించిన ఘనత సావిత్రీబాయి పూలేకు దక్కిందన్నారు. నాయకుడు అనిల్ తదితరులున్నారు.

ఇచ్చోడ: నివాళులర్పిస్తున్న మాల సంఘం నాయకులు

ఇంద్రవెల్లి: ప్రబుద్ధనగర్ బుద్ధ విహార్‌లో సావిత్రీబాయి పూలే వర్ధంతి సభలో మాట్లాడుతున్న మాయాబాయి

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- సూపరింటెండెంట్ ఉపేందర్
- నమస్తే తెలంగాణ కథనానికి స్పందన

నార్నూర్ ధవాఖానలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

నార్నూర్, మార్చి10: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని దవాఖాన సూపరింటెండెంట్ ఉపేందర్ వైద్య సిబ్బందిని హెచ్చరించారు. నమస్తే తెలంగాణ దిన పత్రికలో శనివారం ప్రచురితమైన దవాఖానలో రోగుల అవస్థలు అనే కథనానికి వైద్యశాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలిస్తూ వివరాలు తెలుసుకున్నారు. పలు విషయాలపై సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. దవాఖాన ప్రసవ సమయంలో బాలింతలకు వడ్డించే భోజనం పై ఆరా తీశారు. రుచికరమైన భోజనం వడ్డించేలా చూడాలని తెలిపారు. మరోసారి ఇలాంటివి పునరావృత్తం కావద్దని భోజన నిర్వాహకులను ఆదేశించారు. నీటి సమస్య పరిష్కారానికి కలెక్టర్, ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్తామన్నారు. రోగులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, వైద్య సిబ్బంది కొరతను జిల్లా అధికారులకు విన్నవిస్తామని చెప్పారు. ఆయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న డీఎస్పీకి సన్మానం

బదిలీపై వెళ్తున్న డీఎస్పీ ఉమేందర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

ఎదులాపురం, మార్చి10: ఆదిలాబాద్ డీఎస్పీ) పనిచేసి బదీలీపై వెళ్తున్న ఉమేందర్‌కు ఆదివారం కార్యాలయ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఇక్కడి ప్రజలు, సిబ్బంది చూపిన ప్రేమానురాగాలు మరిపోలేన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది సహకారంతోనే నేరాలను అరికట్టగలిగామని చెప్పారు. ఇక్కడ నూతన డీఎస్పీ జీవన్‌రెడ్డి, వన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు సత్యనారాయణ, అశోక్, ఫణీందర్, ఎస్ఐలు విష్ణువర్ధన్, పురుషోత్తం, డీఎస్పీ డ్రైవర్లు సుధాకర్‌రెడ్డి, సముద్రాల నర్సయ్య, రైటర్లు గణేశ్, రవి, కిష్టయ్య, జైపాల్, గన్‌మెన్లు నర్సింగ్, ప్రవీణ్ ఉన్నారు.

మారుమూల గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఇంద్రవెల్లి, మార్చి10: మారుమూల గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు. ఆదివారం మండలంలోని సమక, పాటగూడ, గేట్టపల్లి, మారుతిగూడ గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి మాట్లాడారు. పాటగూడలో అన్నిసౌకర్యాలతో కొలాం కమ్యూనిటీ మల్టీపర్పస్ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జడ్పీటీసీ పుష్పలత, మండలాధ్యక్షుడు ఉత్తమ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు మసూద్, పట్టణాధ్యక్షుడు జహీర్, నాయకులు పవార్ దూద్‌రాం, నాగోరావ్, మాణిక్‌రావ్, మారుతి, గోవింద్‌రావ్, లక్కేరావ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

సమస్యల పరిష్కారానికి కృషి

ఉట్నూర్, మార్చి10: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో పర్యటించి, స్థానికుల సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల్లో విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్ రూరల్, మార్చి 10: పెందూర్ గూడకు చెందిన నర్సాపూర్ రాయిసెంటర్ సర్‌మేడీ దేవుషాపటేల్ భార్య ఇటీవల మృతి చెందింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

సరిహద్దు వరకు రోడ్డు కోసం ఉద్యమిస్తాం

మాట్లాడుతున్న జేఏసీ కన్వీనర్ ఎల్టీ నరేశ్‌రెడ్డి

భీంపూర్, మార్చి10: జిల్లాలోని 55 గ్రామాలను కలుపుతూ ఉన్న భీంపూర్ మండల కరంజి(టీ) సరిహద్దు రోడ్డు కోసం ఉద్యమిస్తామని కరంజి రోడ్డు సాధన కమిటీ జేఏసీ కన్వీనర్ ఎల్టీ నరేశ్‌రెడ్డి తెలిపారు. 26 పంచాయతీల సాధన కమిటీ ప్రతినిధులతో కలిసి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్టీసీకి కలెక్షన్ల రూటు అధ్వానంగా తయారైనా పట్టించుకునే వారు లేరన్నారు. దశాబ్దాల కష్టాల అనంతరం తెలంగాణ వచ్చిన తర్వాత బీఆర్ఎస్ సర్కారు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టిందన్నారు. తర్వాత అధ్వానంగా మారిందని, అధికారులు, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపనలు చేసి అలసిపోయామన్నారు. కాంగ్రెస్ సర్కారు ఈ రోడ్డు నిర్మాణం విషయంలో రెండు రోజుల్లోగా నిర్ణయం వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాజకీయపార్టీలకు అతీతంగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ఆందోళనలు చేపడుతున్నామని పేర్కొన్నారు. 18 వేల పైగా ఓటర్లున్నా భీంపూర్ మండల ప్రధాన రోడ్డు గురించి పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కరంజి(టీ) సహా ఇక్కడి మారుమూల గ్రామాలే సర్కారుకు అన్ని పన్నులు చెల్లించడంలో ముందున్నాయనే విషయం గుర్తించాలన్నారు. ఉన్నతాధికారులు, పాలకులు కరంజి రూట్‌లో ఆర్టీసీ బస్సులపై వచ్చి రోడ్డు పరిస్థితి తెలుసుకోవాలని కోరారు. ఎంపీ ఎన్నికల కోడ్ కంటే ముందే ఈ రోడ్డు పనులు ప్రారంభించాలన్నారు. సమావేశంలో జేఏసీ ప్రతినిధులు బండి గజానన్, కొక్కెరి సంతోష్, ఏనుగు ప్రకాశ్‌రెడ్డి, జజ్జెరి అనిల్, సతీశ్‌యాదవ్, గజానన్, దేరడ్డి రాజు, రైతులు ఉన్నారు.

కరంజి రోడ్డు కోసం జేఏసీ ఆవిర్భావం

మండలంలోని సరిహద్దు గ్రామాలు కరంజి(టీ), గుబిడి వరకు 50 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం ఆదివారం సాధన కమిటీ జేఏసీ ఏర్పాటైంది. 26 పంచాయతీలు, అనుబంధ గ్రామాల క్రియాశీలక సభ్యులతో రాజకీయాలకతీతంగా ఈ జేఏసీ ఏర్పాటైనట్లు కన్వీనర్ తెలిపారు. కన్వీనర్‌గా ఎల్టీ నరేశ్‌రెడ్డి, కో కన్వీనర్లుగా గోముత్రికి చెందిన బండి గజానన్, బక్కి సతీశ్‌యాదవ్‌ను ఎన్నుకున్నారు. 26 గ్రామ పంచాయతీలనుంచి సభ్యులను నియమించనున్నారు.

పట్టుదలతో దేనినైనా సాధించవచ్చు

నార్నూర్,మార్చి10:పట్టుదలతో దేనినైనా సాధించవచ్చని ఎంపీటీసీ పరమేశ్వర్ పేర్కొన్నారు. గురుకులంలో ఉద్యోగం సాధించిన జాడే నరేందర్‌ను దళిత నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేందర్ తన తల్లిదండ్రులు మరణించడంతో కుటుంబ పోషణకు మార్కెట్‌లో పాన్ షాప్ నడిపించుకుంటూ, పట్టుదలతో చదివి గురుకులంలో ఉద్యోగాన్ని సాధించాడని కొనియాడారు. చదువుకు పేదరికం అడ్డురాదని, నేటితరం యువత నరేందర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. విద్యావేత్త బాలాజీకాంబ్లే, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు లోకండే దేవ్‌రావు, నవీన్, కేశవ్, దుర్గే రుక్మాబాయి, మీనాబాయి, శాంతారావు, సునీల్, సురేందర్ తదితరులున్నారు.

పొచ్చరవాసికి జ్యోతిష్య బ్రహ్మ అవార్డు

బోథ్, మార్చి 10 : పొచ్చర గ్రామానికి చెందిన డాక్టర్ బిట్లింగ్ ముత్తన్నకు జ్యోతిష్య బ్రహ్మ అవార్డు వచ్చింది. ఆదివారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో ఎన్ఎస్ ఆస్ట్రాలజీ హైదరాబాద్ వారు అవార్డు అందజేశారు. జ్యోతిష్య శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేసినందుకు గాను పూర్తి చేసిన వారికి ఆస్ట్రాలజీ వారు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. నిర్వాహకులు పాల్గొన్నారు.

సేవా భావంతో ముందుకు సాగాలి

ఉట్నూర్, మార్చి10: సేవాభావంతో ముందుకు సాగితే మంచి గుర్తింపు లభిస్తుందని ఉట్నూర్ సీఐ మొగిలి పేర్కొన్నారు. ఆదివారం ఉట్నూర్ హిందూ ధార్మిక క్షేత్రాల ప్రతినిధులు, సంఘాల ఆధ్వర్యంలో సీఐ కార్యాలయంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్లైం రేటు తగ్గిచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాజగోపాల్, గోపాల్‌సింగ్, అరికెల్ల అశోక్, లింగన్న, బింగి వెంకటేశ్, నాగన్న, శ్రీనివాస్, అంజన్న, సాయి, హేమంత్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

బోథ్, మార్చి 10 : మండలంలోని దేవులనాయక్ తండా గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.3 లక్షలతో ఆదివారం చింతలబోరి ఎంపీటీసీ సునీతా రోహిదాస్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే లక్ష్యంతో బోథ్ ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జాదవ్ బాబులాల్, రాథోడ్ మోతీలాల్, ఆడె ధరం సింగ్, జాదవ్‌కృష్ణ, రాథోడ్ ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా : పలువురికి తీవ్రగాయాలు

ఇంద్రవెల్లి, మార్చి10: పాటగూడ గ్రామ సమీపంలో ట్రాక్టర్ బోల్తాపడి ఆదిలాబాద్ రూరల్ మండలం ఖండాలకు చెందిన పలువురికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు, 108 అంబులెన్స్ సిబ్బంది ఆత్రం అశోక్, సాయినాథ్, వినోద్ తెలిపిన వివరాల ప్రకారం.. శివరాత్రి సందర్భంగా ఖండాల గ్రామానికి చెందిన ఆదివాసీలు మహాభారత నాటిక ప్రదర్శన కోసం శనివారం రాత్రి సిరికొండ మండలం సుంకిడి గ్రామానికి వెళ్లారు. రాత్రి మహాభారత నాటక ప్రదర్శన చేసి ఆదివారం ట్రాక్టర్‌లో తిరిగి ఖండాలకు వస్తుండగా ఇంద్రవెల్లి మండలం పాటగూడ(కే) సమీపంలో ప్రమాదవశత్తు ట్రాక్టర్ బోల్తాపడింది. ఈ ఘటనలో కృష్ణ కాలు విరిగింది. కుమ్ర గణువంత్‌రావ్, పెందూర్ కార్తీక్, పెందూర్ శక్రుకు తల, చేతులు, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. వీరితోపాటు మరో 9 మందికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే వచ్చిన అంబులెన్స్ క్షతగాత్రులను జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. కృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు.

ముగిసిన అఖండ హరినామ సప్తాహం

ఇచ్చోడ, మార్చి 10 : గాంధీనగర్‌లో ఏడు రోజులుగా కొనసాగుతున్న అఖండ హరినామ సప్తాహం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా భారీ శోభాయాత్ర నిర్వహించారు. స్వామివారికి కాగడ హారతి తోపాటు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్జున్ సాటి మహారాజ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని సూచించారు. ప్రతి సంవత్సరం గ్రామంలో అఖండ హరినామ సప్తాహం నిర్వహించడంతో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావనలతోపాటు క్రమశిక్షణ, జీవన విధానంలో మార్పు వస్తున్నదని చెప్పారు. వ్యసనాలకు దూరంగా ఉండడానికి సప్తాహం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. అఖండ హరినామ సప్తాహ కార్యక్రమానికి మండలంతోపాటు గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ, మహారాష్ట్ర నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు.

మహాలక్ష్మీ అమ్మవారికి పూజలు

తాంసి, మార్చి 10 : పొన్నారిలోని మహాలక్ష్మీ ఆలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పూలతో అలంకరించి నైవేద్యాలు సమర్పించారు. అర్చకులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలుంటాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు నర్సింగ్ చారి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖారఘు, తాజామాజీ సర్పంచ్ అండె అశోక్, బీఆర్ఎస్ నాయకులు కీర్తి అరుణ్ కుమార్, సిరిగిరి లక్ష్మీపతి, దేవేందర్, ఆనంద్ పాల్గొన్నారు.

సంధ్యారాణికి సన్మానం

ఎదులాపురం,మార్చి10: జిల్లా కేంద్రంలోని న్యూహౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన టీచర్ రాథోడ్ గుణవంత్‌రావు కుమార్తె రాథోడ్ సంధ్యారాణి ఒకేసారి నాలుగు ఉద్యోగాలు సాధించిన విషయం తెలిసిందే. ఆదివారం కాలనీవాసులు సంధ్యారాణిని సన్మానించారు. జడ్పీటీసీలు గణేశ్‌రెడ్డి, చారులతారాథోడ్ మాట్లాడుతూ. ఒకేసారి నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి డిగ్రీ లెక్చరర్ పోస్టు ఎంచుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీరాజేశ్వర్, కౌన్సిలర్ పవన్‌నాయక్, ఆర్అండ్‌బీ డీఈ సురేశ్‌రాథోడ్, పీఆర్ ఈఈ శైలేందర్, ఎంపీటీసీలు వెంకన్నయాదవ్, పోశెట్టి ఉన్నారు.

జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలి

ఆదిలాబాద్ రూరల్, మార్చి 10 : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం ఆదిలాబాద్‌లోని శిశు మందిర్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అఖిల భారతీయ రాష్ట్రీయ శిక్షక్, మహా సంఘం పాఠశాల వింగ్ ప్రభాకర్ పాలేటి వెంకట్‌రావు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ, జాతీయ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీల్ చవాన్, గోపీకృష్ణ, ఆర్థిక కార్యదర్శి నారాయణ, జిల్లా నాయకులు అంబాజీ, వెంకటరాంరెడ్డి, గంగాధర్, రాజ్‌కుమార్, దేవ్‌రావ్, కేశవ్‌రావ్, వసంత్‌రావ్ పాల్గొన్నారు.

బాబన్న 'రణస్వరం' ఆవిష్కరణ

భీంపూర్, మార్చి10: జిల్లాకు చెందిన కవి బాబన్న విరచిత రణస్వరం కవితా సంపుటిని ఆదివారం హైదరాబాద్ తాజ్‌హోటల్‌లో ప్రముఖ క